# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం


రామవరంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డి

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి**

దంతాలపల్లి, నవంబర్ 6: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని తూర్పుతండా, రామవరం, దొనకొండ, లక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అనంతరం ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి రెడ్యానాయక్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొల్లాద్రి మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, జిల్లా నాయకుడు నూకల గౌతమ్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గడ్డం వెంకన్న, సారంగపాణి, భరత్, పొట్యానాయక్, వెంకన్న, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి


తండా ధర్మారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ అరుణ

మరిపెడ, నవంబర్ 6: డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి డీఎస్ రెడ్యానాయక్‌తోనే సాధ్యమని ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని తండా ధర్మారం గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. సన్నబియ్యం, రూ.400కు వంట గ్యాస్, రూ.16వేల రైతుబంధు తదితర సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్‌ను గెలిపించాలి

నర్సింహులపేట, అక్టోబర్ 6: ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు బీఆర్‌ఎస్ అభ్యర్థి, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. సోమవారం రెడ్యానాయక్ గెలుపును కోరుతూ మండల కేంద్రంతోపాటు, రామన్నగూడెం, పడమటిగూడెం, గోల్ బొడ్డుతండా, ఫకీరతండా, పెద్దనాగారం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వలస నాయకులు వచ్చి లేనిపోని మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని, వారిని నమ్మవద్దన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే, పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు మధురెడ్డి, అనిల్, నర్సయ్య రాంరెడ్డి, చంద్రశేఖర్, విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


రామన్నగూడెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ నర్సయ్య

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తాయి
- నియోజకవర్గంలోని ప్రతి వార్డులో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న


డోర్నకల్: గాంధీ సెంటర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వీరన్న, నాయకులు

డోర్నకల్, నవంబర్ 6: అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధి 10, 11, 12 వార్డుల్లో ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని వివరించారు. ప్రతి వార్డులో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు కాలా సురేందర్ కుమార్ జైన్, పోటు జనార్దన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అజీత్‌మియా, పీఏసీఎస్ డైరెక్టర్ తవ్వ వరలక్ష్మి, నాయకులు పచ్చిపాల శ్రీనివాస్, లింగస్వామి, రాంబాబు, మల్లేశం, వీరభద్రం, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ నాయకుడు అంగోత్ లచ్చు అన్నారు. సోమవారం అందనాల పాడు గ్రామ పంచాయతీ కొత్తతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగోత్ రాంచంద్రు, ఉపసర్పంచ్ రాంబాబు, పార్టీ నాయకులు అంగోత్ హరీశ్, శోభన్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి: బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తట్టుపల్లి గ్రామ అధ్యక్షుడు మట్ట చిన్న సైదులు అన్నారు. సోమవారం మండలంలోని తట్టుపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అంతటి యాలాద్రి, యాసారపు నారాయణ, రవీందర్, కొండల్, జానీ, ఉపేందర్, మురళి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.


డోర్నకల్: కొత్తతండాలో ప్రచారం చేస్తున్న లచ్చు, నాయకులు


కురవి: తట్టుపల్లిలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ, నవంబర్ 6: పట్టణ కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన గోగునాథ్ బాలాజీ సింగ్ మృతదేహానికి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలోని గ్రామీణ వైద్యుడు వన్నె వీరస్వామి తనయుడు భరత్ ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ జీ సింధూరాకుమారి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్ ఉన్నారు.

## బీఆర్‌ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు పగిడిపల్లి, విస్సంపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మంగపతిరావు మాట్లాడారు. దేశం గర్వించే రీతిలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, దేవేందర్‌రావు, శ్రీను, ధారాసింగ్, చెన్నయ్య, దుండి మురళి తదితరులు పాల్గొన్నారు.


వడ్డెర కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


విద్యార్థిని కావ్యను అభినందిస్తున్న హైస్కూల్ కరస్పాండెంట్ లీనా, ప్రిన్సిపాల్ థెరిసా

## 'రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు విద్యార్థిని కావ్య ఎంపిక

డోర్నకల్, నవంబర్ 6: హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ విద్యార్థిని కావ్య ఎంపికైంది. యూత్, జూనియర్ 45 కిలోల విభాగం నుంచి కావ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ లీనా, ప్రిన్సిపాల్ థెరిసా, పీఈటీలు సుధాకర్, ఉపేందర్ సిస్టర్స్ పుష్పా, విజయ్ జోసెఫ్, గీతా, యామిని, కుమార్ విద్యార్థిని కావ్యను అభినందించారు.